క్లుప్తంగా

పోలీసు కవాతు



రాజంపేటలో కవాతు చేస్తున్న పోలీసులు

రాజంపేట : రాజంపేట డీఎస్పీ వీకేఎన్ చైతన్య ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం పోలీసు కవాతు నిర్వహించారు. త్వరలో సాధారణ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో పోలీసుశాఖ ఈ కవాతు నిర్వహించింది. ఎన్నికలకు ముందుస్తుగా పోలీసు మార్చ్ నిర్వహించడంతో ఎన్నికల వాతవరణం మొదలైనట్టుగా పట్టణవాసులు గుర్తించారు. కవాతులో పట్టణ సీఐ మద్దయ్య ఆచారి, రూరల్ సీఐ మంజునాథరెడ్డి, ఎస్ఐలు మోహన్‌గౌడ్, రఘురాం, రవికుమార్, ఎస్ఎస్‌బీ సెంట్రల్ ఆర్మ్‌డ్ పోలీసు ఫోర్స్, స్థానిక పోలీసులు పాల్గొన్నారు.

ప్రారంభమైన వార్షికోత్సవం



ఒంటిమిట్ట : మండల పరిధిలోని సాలాబాదు పంచాయతీ మలకాటుపల్లి శివారులో వెలసిన వీరగంగమ్మ ఆలయ అష్టమ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తిప్పన వెంకటసుబ్బారెడ్డి, గంగిరెడ్డి, వీరగంగమ్మ ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ శుక్రవారం నుంచి మూడు రోజులపాటు అమ్మవారికి విశేష పూజలు, హోమాలు జరుపనున్నట్టు పేర్కొన్నారు. ప్రతి రోజు పూజలనంతరం అన్నదాన కార్యక్రమాలుంటాయని తెలియజేశారు.

ఆలయం ప్రారంభం



గొడుగు స్వామికి పూజలు చేస్తున్న భక్తులు

గాలివీడు : మండలంలోని తూముకుంట గ్రామం చిగురువనం (శివమాలి)లో శుక్రవారం మహాశివరాత్రి పర్వదినాన పెద్దగొడుగు స్వామి నూతన ఆలయాన్ని శాస్త్రోక్తంగా ప్రారంభించారు. గ్రామస్తులు, పూజారి బత్తులయ్య, ఇడగొట్టు సత్యప్ప కుటుంబ సభ్యుల సొంత నిధులతో ఆలయ నిర్మాణాన్ని పూర్తి చేసినట్లు తెలిపారు. సాక్షాత్తు శ్రీ వీరమల్లేశ్వర స్వామి స్వరూపమైన పెద్దగొడుగు స్వామిని భక్తులు పెద్ద ఎత్తున దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

మహిళలకు సన్మానం



మహిళలను సత్కరించిన ఆకేపాటి

రాజంపేట : పట్టణంలోని ఆకేపాటి భవన్‌లో శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆకేపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్య, వైద్య, ప్రజాప్రతినిధులతోపాటు పలువురు మహిళలను వైఎస్సార్‌సీపీ అభ్యర్థి ఆకేపాటి అమరనాథరెడ్డి సన్మానించారు.

రాయచోటిలో..



రాయచోటి టౌన్ : మహిళలు అన్ని రంగాలలో రాణించాలని డైట్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నిర్మల అన్నారు. శుక్రవారం డైట్ పాఠశాలలో ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం (ఏపీయూఎస్) ఆధ్వర్యంలో జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. అనంతరం ఆపస్ ఆధ్వర్యంలో మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు.

ముమ్మరంగా ప్రచారం



గోపగుడిపల్లెలో ఎన్నికల ప్రచారంలో గ్రామ నాయకులు

రామాపురం : మండలంలోని గోపగుడిపల్లె పంచాయితీలో సర్పంచ్ సుబ్బయ్య ఆధ్వర్యంలో శుక్రవారం నాగరాజుపల్లి, గాజులపేట, గొల్లపల్లి, గోపగుడిపల్లె కస్పా, హరిజనవాడ మాలపల్లెకు గ్రామ నాయకులతో కలిసి గడప గడపకు వెళ్లి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డిని, ఎంపీ మిథున్‌రెడ్డిలను ఓటు వేసి భారీ మెజార్టీ గెలిపించాలన్నారు. అలానే బండపల్లె గ్రామంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు కలిసి దిగువ హరిజనవాడ, బైనేనిహరిజనవాడలో ఇంటింటికి వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు.

హరహర శంకరా.. భక్తవ శంకరా

- ఘనంగా మహాశివరాత్రి వేడుకలు
- భక్తులతో కిక్కిరిసిన శివాలయాలు
- మూడు నియోజకవర్గాల పరిధిలోని శైవ క్షేత్రాల్లో వైభవంగా కల్యాణాలు
- పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యేలు, ఆకేపాటి



ఓబులవారిపల్లె: పూజలందుకుంటున్న నీలకంఠుడు



లక్కిరెడ్డిపల్లె: ప్రత్యేక పూజల్లో పాల్గొన్న భక్తులు



పుల్లంపేట: కల్యాణం నిర్వహిస్తున్న వేద పండితులు



సంబేపల్లె: శివాలయానికి పోటెత్తిన భక్తులు



రామాపురం: ప్రత్యేక పూజల్లో ఎమ్మెల్యే గడికోట, కుటుంబసభ్యులు



రైల్వేకోడూరు: రామాలమ్మ కోనలో అన్నదానం చేస్తున్న ప్రభుత్వవిప్ కొరముట్ల

రాజంపేట రూరల్ : మహాశివరాత్రి సందర్భంగా మండల పరిధిలోని శివాలయాలు శుక్రవారం భక్తులతో పోటెత్తాయి. ప్రముఖ పుణ్యక్షేత్రం అత్తిరాలలోని శ్రీకామాక్షి సమేత త్రేతేశ్వరస్వామిని దర్శించేందుకు వేకువజామునుంచే భక్తులు అధిక సంఖ్యలో ఆలయం చేరుకున్నారు. దీంతో ఆలయ ప్రాంగణం భక్తులకు కిక్కిరిసిపోయింది. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డీఎస్పీ వీఎన్‌కే చైతన్య ఆధ్వర్యంలో పోలీసులు ముందస్తు చర్యలు తీసుకున్నారు. వివిధ స్వచ్ఛంద సంస్థలు, సేవ సంస్థలు భక్తులకు పెద్ద ఎత్తున అన్నదానం, మజ్జిగ, మంచి నీళ్ల కేంద్రాలను ఏర్పాటు చేశారు. సాయంత్రం శిఖర దీపారాధనలో భక్తులు హాజరై శివనామస్మరణలతో హోరెత్తించారు. రాత్రి 12కు లింగద్భోరణ, 1 గంటకు నంది ఉత్సవాన్ని వైభవంగా జరిపారు. కాగా జెడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్‌నాథరెడ్డి త్రేతేశ్వరుని దర్శించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ ఈఓ జీ కొండారెడ్డి, కమిటీ చైర్మన్ వి.వెంకటసుబ్బారెడ్డిలు ఆకేపాటికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. కార్యక్రమాలలో ఆలయ ఈఓ జి.కొండారెడ్డి, కమిటీ చైర్మన్ వీవీ సుబ్బారెడ్డి, ఆలయ ధర్మకర్తలు, వివిధ శాఖల అధికారులు, భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

అన్నమయ్య జన్మస్థలంలో..

పద కవితా పితామహుడు అన్నమాచార్యుల అవ్వగారి గ్రామం, మహా శివభక్తుడు భక్త కన్నప్ప జన్మస్థలమైన ఊటుకూరు గ్రామంలో వెలసిన శ్రీనాగలింగేశ్వరస్వామి ఆలయంలో కల్యాణోత్సవాన్ని కనుల పండువగా నిర్వహించారు. వేడుకలలో జెడ్పీ చైర్మన్ ఆకేపాటి పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. అలానే మండల పరిధిలోని వరదయ్యగారిపల్లి గ్రామంలో వెలసిన అక్కమ్మతల్లి ఆలయంలో శివరాత్రిని పురస్కరించుకొని శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదే విధంగా అక్కమ్మ సమేత శ్రీ సిద్దేశ్వరస్వామిలకు ఘనంగా కల్యాణోత్సవం నిర్వహించారు.

ప్రత్యేక పూజల్లో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

రామాపురం : మహాశివరాత్రి పండుగ సందర్భంగా శుక్రవారం మండంలోని గ్రామాలలో భక్తులతో శివాలయాలు కిటకిటలాడాయి. తెల్లవారుజాము నుండే భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయాలకు చేరుకొని అభిషేకాలు, పూజలు నిర్వహించారు. హసనాపురం గ్రామంలోని శివాలయంలో శుక్రవారం కుటుంబ సభ్యులతో కలిసి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి, రుద్రాభిషేకంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సర్వాంతర్యామి పరమశివుడన్నారు. మహాశివరాత్రి నాడు పాటించే జాగరణ నిరంతర చైతన్యానికి, పరిసరాల పట్ల జాగురతకు సంకేతమన్నారు. ఎమ్మెల్యే వెంట సుదీప్‌రెడ్డి, చంద్రమోహన్‌రెడ్డి, చలమారెడ్డి, సర్పంచ్ ఆంజనేయులు, మాజీ ఎంపీటీసీ రమణ, హరినాథరెడ్డి, ఆంజనేయరెడ్డి, అమర, కోఆప్షన్ సభ్యుడు అజీం, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

శివనామస్మరణతో మార్మోగిన శైవక్షేత్రాలు

ఓబులవారిపల్లె : మహాశివరాత్రి సందర్భంగా శుక్రవారం మండలంలోని శైవక్షేత్రాలు శివ నామస్మరణతో మారుమ్రోగాయి. ఉదయం నుంచి భక్తులు శివాలయలకు వెళ్లి ప్రత్యేక పూజలను నిర్వహించారు. వైకోట గ్రామ పరిధిలోని గుండాలకోనకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులను నడపడం జరిగింది. జిల్లా నుంచే కాకుండా రాష్ట్రంలోని ఇతర ప్రాంతల నుంచి భక్తులు గుండాల కోన నీలకంఠేశ్వరుడిని దర్శించుకొని మొక్కులు చెల్లించారు. తహసీల్దార్ శేషగిరిరావు, ఎస్ఐ చిన్నపెద్దయ్య భక్తులకు అసౌకర్యం కలగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టడం జరిగింది. వెంటాపురం, రామలమ్మకాలువ, పున్నటివారిపల్లె శివాయలయల్లో భక్తులు పెద్ద ఎత్తున చేరుకొని పూజలు నిర్వహించారు. కాగా మండలంలోని పెద్దఓరంపాడు గ్రామ సమీపంలోని శ్రీ గౌరిసిద్ధలేశ్వరుడిని శుక్రవారం ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు, ఏపీటీడీసీ డైరెక్టర్ సాయికిషోర్‌రెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

వైభవంగా కల్యాణం

చిన్నమండెం : మండల వ్యాప్తంగా మహాశివరాత్రి పర్వదినాన్ని శుక్రవారం భక్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఆయా శివాలయాల్లో నిర్వహించిన శివపార్వతుల కల్యాణం వైభవోపేతంగా ఆలయ అర్చకులు నిర్వహించారు. భక్తులు కల్యాణోత్సవంలో పాల్గొని స్వామి వార్లకు ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం పలు ఆలయాల్లో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

రాయచోటిలో..

రాయచోటి టౌన్ : శివనామస్మరణలతో శైవక్షేత్రాలు మార్మోగాయి. శుక్రవారం మహాశివరాత్రి పర్వదినం కావడంతో శైవక్షేత్రాలుగా విరాజిల్లుతున్న శివాలయాల్లో ఉదయం నుంచే పరమశివుడికి విశేషమైన పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అలాగే శివపార్వతుల కల్యాణం కనుల పండువుగా నిర్వహించారు. ఈ క్రమంలో శ్రీ భద్రకాళీ సమేత శ్రీ వీరభద్రస్వామి ఆలయంలో అఘోరలింగేశ్వరుడికి విశేషమైన పూజలు నిర్వహించారు. అలాగే అత్యంత పురాతనమైన శివాలయం పాతరాయచోటిలో వెలసిన శ్రీ అగస్త్యేశ్వర స్వామి ఆలయంలో శివపార్వతుల కల్యాణం జరిపారు. చెక్ పోస్టు వద్ద వెలసిన ఉమామహేశ్వర స్వామి వారికి ఆలయ ధర్మకర్త అరమాటి శివగంగిరెడ్డి ఆధ్వర్యంలో విశేష పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అలాగే జగదాంబ సెంటర్‌లో వద్ద ఉన్న శివాలయంలో ఇందుకూరుపల్లె శివ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు. చెన్నముక్కపల్లె శివాలయంలో శివపార్వతుల కల్యాణం అత్యంత భక్తిశ్రద్ధలతో భక్తుల కన్నుల పండువుగా నిర్వహించారు. అలాగే రాత్రి శివపురాణం, హరికథ, వీధి నాటకంతోపాటు జాగారణ నిర్వహించారు.

శివ నామస్మరణం.. సకల పాపహరణం

లక్కిరెడ్డిపల్లె : శివనామస్మరణం సకల పాపహరణమని, ఆది దంపతుల చల్లని దీవెనలతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని అన్నమయ్య జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షులు ఎం.సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం హసనాపురం శివాలయంలో కుటుంబ సమేతంగా శివపార్వతులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

పుల్లంపేటలో

పుల్లంపేట : మహాశివరాత్రి సందర్భంగా పుల్లంపేట మండలంలోని శ్రీపర్వతవర్ధినీ శ్రీ శాంతిలింగేశ్వరస్వామి ఆలయం, అనంతంపల్లిలోని శివాలయం, పుత్తనవారిపల్లిలోని శివాలయం, కొత్తపేటలలోని శివాలయాలలో భక్తులు భారీ సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు. దీంతో శివాలయాలు శివనామస్మరణలతో మార్మోగాయి. కొత్తపేట శివాలయంలో పూజారి గిరిశర్మ ఆధ్వర్యంలో సాయంత్రం వేల అంగరంగ వైభవంగా స్వామి, అమ్మవార్ల కళ్యాణం నిర్వహించారు. అనంతరం వడ్డిపల్లెకు చెందిన రవి అన్నదాన కార్యక్రమం భక్తులకు ఏర్పాటు చేశారు.

నందలూరులో..

నందలూరు(రాజంపేట) : హరహర శంభో శంకర అంటూ భక్తుల శివనామస్మరణతో మండలంలోని శివాలయాలు మార్మోగాయి. శుక్రవారం మహాశివరాత్రి పండుగను పురస్కరించకొని తెల్లవారుజామున నుండి భక్తులు ఆలయాలకు పోటెత్తారు. నాగిరెడ్డిపల్లె పంచాయతీ పరిధిలోని నారాయణరాజుపేట సమీపంలో వెలసిన శివాలయాన్ని రాజంపేట వైఎస్సార్ సిపి శాసనసభ అభ్యర్థి ఆకేపాటి అమరనాథరెడ్డి మండల నాయకులతో కలిసి ఆలయాన్ని సందర్శించారు. అలానే మండలంలోని ఇతర శివాలయాలలో భక్తులు విశేష పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలను అందుకున్నారు.

సంబేపల్లెలో..

సంబేపల్లె : మండల పరిధిలోని మోటకట్ల, సంబేపల్లెలలో కొలువైన శ్రీ వెంకట శివసాయి, గుహేశ్వరి పసుపతినాథ ఆలయాలకు భక్తులు పోటెత్తారు. శుక్రవారం మహాశివరాత్రిని పురస్కరించుకొని ఆలయంలోని మూలవిరాట్‌లకు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వచ్చిన భక్తులకు దాతల సహకారంతో తీర్థప్రసాదాలతోపాటు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. అలానే రాయచోటి ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి ఆలయంలో స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు జరిపారు.

భక్తులతో కిటకిటలాడిన రామాలమ్మకోన

రైల్వేకోడూరు : మండలంలో శుక్రవారం శివరాత్రి వేడుకలు ఘనంగా జరిగాయి. పట్టణం, మండలంలోని శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. శివనామస్మరణలతో హోరెత్తాయి. మండలంలోని అనంతరాజుపేట పంచాయతీలోని రామాలమ్మ కోన వద్ద భక్తుల తాకిడి కనిపించింది. ప్రభుత్వవిప్ కొరముట్ల రామాలమ్మకోనలోని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం ముప్పాల హేమనవర్మ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి, భక్తులకు అన్నం వడ్డించారు.

గాలివీడులో..

గాలివీడు : మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం శివాలయాలు శివ నామస్మరణలతో మార్మోగాయి. తెల్లవారుజాము నుండే భక్తులు ఆలయాలకు పోటెత్తారు. మండలంలోని గండిమడుగు శ్రీ ఉమామహేశ్వర స్వామి, ఎగువ గొట్టివీడు శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయాలలో లింగమూర్తులకు ప్రత్యేక అలంకరణలు, అభిషేకాలు, పూజలు కొనసాగాయి. భక్తులు ఉపవాస దీక్షలు చేపట్టారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ కమిటీలు, పోలీసులు చర్యలు తీసుకున్నారు.

పెనగలూరులో..

పెనగలూరు (ఓబులవారిపల్లె) : మండల కేంద్రమైన పెనగలూరులో శివపార్వతుల కల్యాణం శుక్రవారం రాత్రి అంగరంగ వైభవంగా జరిగింది. ఆలయ అర్చకులు రామలింగయ్యస్వామి, వరలక్ష్మమ్మ దంపతులు ఈ కల్యాణాన్ని నిర్వహించారు. తూర్పుపల్లిలోని బోడమల్లేశ్వరస్వామి ఆలయంలో శివపార్వతుల కల్యాణం బుజ్జిరెడ్డి కుటుంబ సభ్యులు నిర్వహించారు. మండలంలోని శివాలయాలలో వేకువజాము నుంచే భక్తులు పోటెత్తారు. ప్రతి ఆలయంలో అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

నిత్యపూజ స్వామి కోనలో..

సిద్దవటం : మండలంలోని నిత్యపూజ స్వామి కోన, సిద్దవటం గ్రామ సమీపంలోని కపర్థీశ్వరస్వామి కోన, సిద్దవటంలోని కామాక్షి సిద్దవటేశ్వర స్వామి, కనుమలోపల్లె సమీపంలోని నీలకంఠేశ్వరస్వామి తదితర ఆలయాల్లో మహా శివరాత్రి పర్వదినాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ ఆలయాలకు భక్తులు విశేష సంఖ్యలో విచ్చేసి వారి మొక్కులు తీర్చుకున్నారు. భక్తులు నీటి గుండాల్లో తడిబట్టలతో స్నానాలు చేసి స్వామివారిని దర్శించుకొని పూజలు చేశారు. నిత్యపూజస్వామిని కడప జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్‌గౌడ్ దంపతులు దర్శించుకున్నారు. అనంతరం కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు.

చిట్వేలిలో..

చిట్వేలి : మహాశివరాత్రిని పురస్కరించుకొని శుక్రవారం తెల్లవారుజాము నుంచే శివాలయాలకు భక్తులు పోటెత్తారు. మండల కేంద్రంలోని శ్రీ శ్యామలాంబ సమేత సోమేశ్వరస్వామి, పాత చిట్వేలిలోని భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయాలలో ఉదయం నుంచి పూజలు, హోమాలు నిర్వహించారు. అదే విధంగా మండలంలోని గ్రామాల్లో శివరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.



రాయచోటి టౌన్: అలంకరణలో అగస్త్యేశ్వరుడు



గుండ్లూరులో దర్శనం ఇస్తున్న అగస్త్యేశ్వరస్వామి



గాలివీడు: అలంకరణంలో రామలింగేశ్వరుడు



పెనగలూరు: అలంకరణలో శివలింగం



రాజంపేట రూరల్: కల్యాణం నిర్వహిస్తున్న దృశ్యం



సిద్దవటం: నిత్యపూజ స్వామి కోనలో కల్యాణోత్సవ దృశ్యం



చిట్వేలి: హోమ పూజల్లో పాల్గొన్న భక్తులు



రాయచోటి టౌన్: అన్నప్రసాదం స్వీకరిస్తున్న భక్తులు



ఒంటిమిట్ట: కల్యాణ ఉత్సవమూర్తుల వెంట ఎమ్మెల్యే మేడా దంపతులు

వైఎస్సార్‌సీపీ విజయానికి సైనికుల్లా పనిచేయండి

- రాజంపేటలో జెడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్‌నాథరెడ్డి ఎన్నికల ప్రచారం
- ముస్లింలతో ఆత్మీయ కలయిక



రాజంపేట: పెద్దమసీదు వద్ద ముస్లిం పెద్దలతో చర్చిస్తున్న ఆకేపాటి అమరనాథరెడ్డి

రాజంపేట : నియోజకవర్గ కేంద్రమైన రాజంపేటలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి ఆకేపాటి అమరనాథరెడ్డి శుక్రవారం ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. రాజంపేట మున్సిపాలిటీ 29, 1వ వార్డులో ఉస్మాన్‌నగర్ కౌన్సిలర్ న్యాయమతుల్లా, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ సుమీయా ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేసిన మేలును ఓటర్లకు వివరించారు. ముఖ్యమంత్రి అందజేసిన నవరత్నాల లబ్ధిని తెలియజేసి, ఫ్యాన్ గుర్తుకే ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈయన వెంట ఆకేపాటి సోదరుడు ఆకేపాటి అనిల్‌రెడ్డి, మున్సిపాలిటీ చైర్మన్ పోలా శ్రీనివాసులరెడ్డి, వైస్ చైర్మన్ మర్రి రవి, డీసీఎంఎస్ చైర్మన్ దండు చంద్రలీల, చొప్పా ఎల్లారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పోలి మురళి, కృష్ణారావుయాదవ్, వడ్డె రమణ, దండు గోపి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ముస్లిం పెద్దలతో ఆత్మీయ కలయిక

రాజంపేట పట్టణంలో పెద్దమసీదు వద్ద శుక్రవారం ముస్లిం పెద్దలతో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి ఆకేపాటి అమరనాథరెడ్డి ఆత్మీయ కలయిక కార్యక్రమం పెద్దఎత్తున చేపట్టారు. ముస్లిం ముఖ్యనేతలు, మతపెద్దలను ఆప్యాయంగా పలుకరించి.. క్షేమ సమాచారాలను అడిగి తెలుసుకున్నారు. ముస్లిం మైనార్టీలు జరగబోవు ఎన్నికల్లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని కోరారు. అనంతరం రాజంపేట పట్టణం పాతబస్టాండులోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి ఆలయంలో నిర్వహించిన స్వామివారి కల్యాణోత్సవంలో ఆకేపాటి పాల్గొన్నారు. అలానే పట్టణంలోని సాయినగర్‌లో బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కాలభైరవ శివలింగాన్ని ఆయన దర్శించుకున్నారు. కార్యక్రమంలో బీసీ నేత కెఎంఎల్ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలందరూ కలిసికట్టుగా పనిచేయాలి

నందలూరు(రాజంపేట) : వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా రాబోయే ఎన్నికల్లో గెలుపుకోసం కృషి చేయాలని రాజంపేట వైఎస్సార్‌సీపీ శాసనసభ అభ్యర్థి ఆకేపాటి అమరనాథరెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం నందలూరు బస్టాండ్ పరిధిలో ఏర్పాటు చేసిన వైఎస్సార్‌సీపీ పార్టీ కార్యాలయాన్ని ఆకేపాటి సందర్శించారు. ఈ సందర్భంగా మండల వ్యాప్తంగా విచ్చేసిన నాయకులు, కార్యకర్తలతో కలిసి రాబోయే ఎన్నికలపై పలు విషయాలు కూలంకుశంగా ఆకేపాటి చర్చించారు.

అనంతపురం గంగమ్మ జాతర ఏర్పాట్ల పరిశీలన

లక్కిరెడ్డిపల్లె : మండలంలోని అనంతపురం గ్రామంలో వెలసిన గంగమ్మ జాతర ఏర్పాట్లను శుక్రవారం రాయచోటి డీఎస్పీ మహబూబ్ బాషా పరిశీలించారు. ఈనెల 11, 12వ తేదీలలో జరగబోవు గంగమ్మ జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 500 మంది పోలీసులను, ప్రత్యేక బలగాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అమ్మవారి దర్శనానికి భారీ సంఖ్యలో వచ్చే భక్తుల కోసం ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. జాతరలో జూదాలు, అక్రమ మద్యం విక్రయాలు, దొంగతనాలు జరిగితే కేసులు నమోదు చేస్తామన్నారు. అలాగే సోమవారం రాత్రి చాందినీ బండ్లు వద్ద ఎలాంటి ఇబ్బందులు జరగకుండా ప్రత్యేక బలగాలను ఏర్పాటు చేస్తామన్నారు. వాహనాల రద్దీని దృష్టిలో పెట్టుకొని వాహనాల స్టాండ్‌లను ఏర్పాటు చేయాలని సీఐ గంగనబాబు, ఎస్ఐ విష్ణువర్ధన్‌లకు సూచించారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ రవీంద్రరాజు, ఆలయ చైర్మన్ ఎం.రెడ్డయ్య, కమిటీ సభ్యులు, పూజారులు రామయ్య, గంగాధర్‌లు పాల్గొన్నారు.



ఏర్పాట్లను పరిశీలిస్తున్న డీఎస్పీ మహబూబ్ బాషా

శాంతికి మూలం మహిళలే



చిట్వేలి: మహిళా పశువైద్యులను సన్మానించిన దృశ్యం

చిట్వేలి : సమాజంలో శాంతి నెలకొల్పడంలో మహిళలు కీలకపాత్ర పోషిస్తున్నారని చిట్వేలి ఏరియా పశు వైద్యశాల సహాయ సంచాలకులు కేడీ వరప్రసాద్ పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా స్థానిక పశువైద్యశాలలో శుక్రవారం మహిళా పశువైద్యసిబ్బందికి సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వరప్రసాద్ మాట్లాడుతూ మహిళలు శాంతికాముకులు కాబట్టి సమాజంలో శాంతిని నెలకోల్పడానికి పాటుపడాలని పిలుపునిచ్చారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

వీరబల్లె (రాయచోటి టౌన్) : మహిళలు అన్ని రంగాలలో రాణించాలని మట్లి పశువైద్యాధికారి డాక్టర్ చింతా జయప్రకాష్ అన్నారు. శుక్రవారం జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మట్లి గ్రామంలో పాడి పరిశ్రమలలో ఉత్తమంగా ఎదగిన మహిళలను సన్మానించారు. అనంతరం మహిళా పాడి రైతులకు బహుమతులు అందజేశారు. అలాగే ఉచితంగా నట్టల నివారణ మందులను పశువైద్యులు పంపిణీ చేశారు.

మహిళలే దేశానికి పట్టుకొమ్మలు



సంబేపల్లె: మహిళలను సన్మానిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకుడు విష్ణువర్ధన్ రెడ్డి



ఉపాధ్యాయురాళ్లను సన్మానించిన దృశ్యం

సంబేపల్లె : మహిళలే రాష్ట్రానికి, దేశానికి పట్టుకొమ్మలని డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. దేవపట్ల సహకార బ్యాంకు ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం సందర్భంగా గ్రామంలోని పలువురు మహిళలను సన్మానించారు.

లక్కిరెడ్డిపల్లెలో..

లక్కిరెడ్డిపల్లె : మండల కేంద్రంలోని స్థానిక విశ్వభారతి ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ వేడుకలకు విశ్వభారతి పాఠశాల డైరెక్టర్ ఆర్.రామచంద్రయ్య కరస్పాండెంట్ కె.రఘునాథరాజులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం పాఠశాలలో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయురాలను పాఠశాల యాజమాన్యం దుశ్శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో పాఠశాల హెడ్‌మాస్టర్ ఆర్.రవీంద్ర, ఉపాధ్యాయులు దర్బార్, చెంద్రాయుడు, రవికుమార్, ధను, ప్రసాద్, ప్రతాప్, స్వామికొండ తదితరులు పాల్గొన్నారు.